# మనం విశాఖపట్నం

అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం

ఆదివారం | 3 | నవంబర్ | 2024 పేజీలు: 7




## శోభాయమానంగా 'సంయుక్త' వార్షికోత్సవం

7






## కంటైనర్‌లో వైన్ షాప్

### రోడ్లపైన తాగుడు, ఊగుడు బయటకు వచ్చేందుకు భయపడుతున్న మహిళలు

విశాఖ క్రైమ్ బ్యూరో, నవంబర్ 2 మనం న్యూస్: విశాఖపట్నం అక్కయ్యపాలెం జగ్గారావు బ్రిడ్జి వద్ద వైన్ షాపు కంటైనర్ లో ఏర్పాటు చేసి అమ్మకాలు ప్రారంభించడంతో మందుబాబులు అక్కడే హల్చల్ చేస్తున్నారు. ప్రారంభం రోజు షాపు వెనుక నిర్వాహకులు మందుబాబులతో అడ్డు అదుపు లేకుండా తాగించారు. బహిరంగంగా మద్యం సేవించడం చట్టరీత్యా నేరం అని పోలీసులు బోర్డు ఏర్పాటు చేసి వారి బాధ్యత వారు నిర్వర్తించారు. ఎక్సైజ్ పోలీసులు అనుమతులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఇంక దొరికిందే సందు అన్నట్లుగా పరిసరాల్లో ఉన్న బడ్డీ ల్లో మందుబాబులు తాగడం మొదలు పెట్టారు. దీంతో ప్రజలతో నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డులో మహిళలు ఇబ్బంది పడుతున్నారు. బహిరంగంగా మద్యం సేవించడానికి ఈ ప్రాంతీయులు వ్యతిరేకిస్తున్నారు. మద్యం

..మిగతా 2లో

## రుషికొండపై ప్రజా కోర్టులో

# చర్చ జరగాలి

### ప్రజాస్వామ్య వాదులంతా ముక్త కంఠంతో ఖండించాలి

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

విశాఖపట్నం, నవంబర్ 02 మనం న్యూస్: ఋషికొండ పై ప్రజా ధనం తో తన స్వార్థం కోసం జగన్ మోహన్ రెడ్డి నిర్మించిన విలాసవంతమైన భవనాలపై ప్రజా కోర్టులో చర్చ జరగాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. శనివారం ముఖ్యమంత్రి ఋషికొండ ప్యాలస్ లో బ్లాక్ ల వారిగా తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఇలాంటి సంఘటనలు జరుగుతాయా అని ఆశ్చర్యం కలుగుతుందని, ఇలాంటివి సాధ్యమా అనిపించిందని పేర్కొన్నారు.

ఒక వ్యక్తి తన విలాసవంతమైన జీవితం కోసం తన స్వార్థం కోసం ఇలాంటి కట్టడాలు చేస్తారాయని, గుండె చేదిరిపోయే నిజాలు ఇక్కడ కనిపించాయని అన్నారు. ఇలాంటి నేరాలు చెయ్యడానికి చాలా గుండె ధైర్యం కావాలని, ఈ ప్యాలస్ చూడడానికి నేను నా మిత్రుడు పవన్ కళ్యాణ్ బిజెపి నాయకులు ప్రయత్నం చేసామని వెళ్లలేకపోయామని తెలిపారు.

చాలా దేశాలు తిరిగాను కానీ పర్యావరణాన్ని విధ్వంసం చేసి ఒక ముఖ్యమంత్రి ఇలాంటి ప్యాలస్ కట్టడం ఎక్కడా చూడలేదని అన్నారు.నిజాం ప్యాలెస్ పలక్నుమా ప్యాలెస్ చూసా ఈ ప్యాలస్ చూస్తే ఆశ్చర్యం ఉద్వేగం కలిగిందన్నారు.

ఉత్తరాంధ్ర ఇరిగేషన్ కోసం 400 కోట్లు ఖర్చు పెట్టలేదు కానీ 430 కోట్ల తో ఈ ప్యాలెస్ కట్టాడని, ఒక రాజులా, చక్రవర్తిలా భవించాడని అన్నారు. 7 బ్లాక్ లలో 13,548 చ.మీటర్లలో కట్టడమే కాకుండా చుట్టూ ఉన్న 18 ఎకరాలను జపాన్ టెక్నాలజీ తో కొండ చుట్టూ ప్రొటెక్షన్ కట్టించారని అన్నారు. పి.ఎం, ప్రెసిడెంట్ ల విడిది కోసం కడుతున్నామని అన్నారు..వారు నావెల్ గెస్ట్‌హౌస్‌లోనే

..మిగతా 2లో





## జివిఎంసి, వి ఎం ఆర్ డి ఎ అభివృద్ధి కార్యక్రమాలపై మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ సమీక్ష

విశాఖపట్నం, నవంబర్ 2 మనం న్యూస్: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ, విశాఖపట్నం మెట్రో రీజనల్ డెవలప్మెంట్ అథారిటీ అభివృద్ధి కార్యక్రమాలపై రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పి.నారాయణ విశాఖపట్నం ఇన్ చార్చ్ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎం.శ్రీ భరత్, శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు, జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్, వి.ఎమ్.ఆర్.డిఎ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్, ఏపీ టిడ్కో- ఎం.డి సునీల్ కుమార్, మెప్మా ఎండి తేజ్ భరత్ తో కలసి వి.ఎమ్.ఆర్.డిఎ కార్యాలయంలో సమీక్షా సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ముందుగా జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ జీవీఎంసీ అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికలను, పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అన్న క్యాంటీన్ల నిర్వహణ, వందరోజుల చర్యల ప్రణాళిక, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, ఆర్థిక ఆదాయం, పిపిపి ప్రాజెక్ట్ పనుల ప్రతిపాదనలు, పట్టణ ప్రణాళిక విభాగం విధులు, ఆదాయం, తదితర అంశాలపై వివరాలను రాష్ట్ర మున్సిపల్ పరిపాలన , పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణకు వివరించారు. జీవీఎంసీ పి పి టి వివరాలను గ్రహించిన మున్సిపల్ మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పునః ప్రారంభించిన పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ల నిర్వహణలో ప్రజలకు ఇబ్బంది కలుగకుండా, నిర్వహణలో లోపం లేకుండా చర్యలు చేపట్టాలని, వందరోజుల చర్యల

..మిగతా 2లో




# కంటైనర్‌లో వైన్ షాప్

**మొదటి పేజీ తరువాయి...**

అమ్మకాలకు ప్రభుత్వం నుంచి అనుమతులతో పాటు నియమ నిబంధనలు కూడా ఉంటాయి కదా మరి వీటిని మందులో కలిపేస్తే ఎలా అని ప్రశ్నించిన బాటసారులకు నిర్వాహకులు ఇచ్చే సమాధానం ఒక్కటే.. టిడిపి పశ్చిమ ఎమ్మెల్యే తాలూకా అని సమాధానం ఇస్తున్నారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే అనుచరులను ప్రశ్నించగా మా ఎమ్మెల్యే ఇలాంటివి సహకరించరని కరాకండిగా చెప్పారు.



# రుషికొండపై ప్రజా కోర్టులో చర్చ జరగాలి

**మొదటి పేజీ తరువాయి...**

ఉన్నారు, వారు ఇలాంటి పాలస్ ను కట్టమని అడగలేదు గదా అని అన్నారు.

## టబ్‌కి 36 లక్షలు

కమోడ్ కు 12 లక్షలు ఖర్చు చేశాడని, 9.88 ఎకరాల్లో 7 బ్లాక్ లతో విలాసవంతమైన ప్యాలస్ ను పర్యావరణానికి విధ్వంసం చేసి నిర్మించడాన్ని ఏ ఒక్కరూ హర్షించరని తెలిపారు. పాలస్ సమూహం దేనికి ఉపయోగ పడుతుందో తెలియడం లేదన్నారు. దేశం లో అత్యంత అరుదైన ప్రదేశం..దేనికీ పనికి రాకుండా భవంతులు కట్టేశారు, ఈ ప్రాంత సరిహద్దుల్లో కి ఎవరిని రాకుండా కట్టడి చేసి, ఎన్జీటి, హైకోర్టు, కేంద్ర ప్రభుత్వాలను మభ్య పెట్టి, అధికారులను భయ పెట్టి , ప్రజల్ని మోసం చేసారని పేర్కొన్నారు. కళింగ బ్లాక్ లో 300 మందికి కాన్ఫిరెన్స్ హాల్ ను నిర్మించారని, అప్పట్లో ఉన్న రాజులకు కూడా ఇలాంటి ఆలోచనలు లేవని,

వేంగి బ్లాక్ ఈ పేరేంటో అర్ధం కాలేదని అన్నారు.

## 100KV సబ్ స్టేషన్ ,

200 టన్నుల సెంట్రల్ Ac, ఎటు చూసినా సముద్రం కనపడేలా వ్యూ తో నిర్మించారని, ఇలాంటి వ్యక్తులు రాజకీయాలలో ఉండడం భావ్యమా అనే అంశం పై చర్చ జరగాలని అన్నారు.

కాపిటల్ నిర్మిస్తామని ప్రజల్ని మభ్య పెట్టి ప్రజా ధనాన్ని మంచినీళ్లు లా ఖర్చు చేసారని అన్నారు. ఆంధ్ర ఎస్కోబా...జగన్ అని, ప్రజల పై గౌరవం ఉంటే వీటన్నిటికీ సమాధానం చెప్పాలని అన్నారు. ఇంతవరకు నేను సిద్ధాంతపరమైన , రాజకీయపరమైన, పోరాటాలు చేసానే కానీ దొంగలతో పోరాటం చేయవలసి వస్తోందని అన్నారు. ఇలాంటి బరితెగింపు ఏ ముఖ్యమంత్రి చేయలేదని, ఈ ఆరాచకాలన్నింటిని ప్రజల ముందు పెడతామని, భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి బాల వీరంజనేయ స్వామి, పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్, మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ, ఎం.పి లు భరత్, కలిశెట్టి అప్పల నాయుడు, శాసన సభ్యులు వంశీ కృష్ణ యాదవ్, గంట శ్రీనివాస రావు, కోండ్రు మురళి, పళ్ళ శ్రీనివాస్, రామకృష్ణ బాబు, పర్యాటక శాఖ సెక్రటరీ వినయ్ చంద్ , జిల్లా కలెక్టర్ హరేంధీర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .





# జివిఎంసి, వి ఎం ఆర్ డి ఎ అభివృద్ధి కార్యక్రమాలపై మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ సమీక్ష

**మొదటి పేజీ తరువాయి...**



ప్రణాళికలో భాగంగా తాగునీటి సరఫరాలో గుర్తించిన గ్యాప్ లను భర్తీ చేయుటకు ప్రజలు వ్యక్తిగత నీటి కుళాయిలను తీసుకునేలా చర్యలు చేపట్టాలని, కాలువల్లో కలుస్తున్న తాగునీటి పైపులైన్లను 398 గుర్తించి 375 పూర్తి చేయగా మిగిలినవి కూడా వెంటనే పూర్తి చేయాలని, 100% కాలువల్లో పూడికలను తొలగించినందుకు,గుర్తించిన 59 గార్బేజ్ అపరిశుభ్ర ప్రదేశాల వద్ద పరిశుభ్రతా చర్యలు చేపట్టి అందంగా తీర్చిదిద్దినందుకు సంతోషం వ్యక్తం చేశారు. నగరంలో దోమలను నిర్మూలించుటకు డ్రోన్ స్ప్రేయింగ్ చేస్తూ గుర్తించిన 64 వాటర్ బాడీలను అందంగా తీర్చిదిద్దాలని, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణలో వ్యర్థాల విభజన, సేకరణ, తరలింపు, నివాసితులు ద్వారా కంపోస్టు తయారీ ప్రక్రియ జరగాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ కు శతశాతం తరలించాలని, వేస్ట్ టు ఎనర్జీ ప్లాంటును దుర్వాసన లేకుండా ఆధునికంగా అభివృద్ధి చేసే చర్యలు చేపట్టాలని, మురుగు నీటి పారుదల ప్లాంట్ల అభివృద్ధి, మురుగునీరును మంచి నీటిగా శుద్ధిచేసే తయారీ పనులు చేపట్టి పరిశ్రమలకు సరఫరా చేయడం ద్వారా ఆర్థిక లాభం చేకూర్చే మార్గాలు చేపట్టాలన్నారు. 24 లక్షల గల నగర ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీటిని అందించేందుకు 24/7 నీటి సరఫరా పథకాన్ని పూర్తిస్థాయిలో అమలుపరచాలని, తాగునీటి సరఫరా లో నిత్యం నీటి నాణ్యత తనిఖీలను నిర్వహించాలన్నారు. వీధి దీపాలు నిర్వహణలో ఎక్కడ లోపం లేకుండా శత శాతం నిత్యం వీధి దీపాలు వెలిగేలా చర్యలు చేపట్టాలని, గుర్తించిన 139 డార్క్ స్పాట్స్ లో వెంటనే కాంతివంతమైన వీధి దీపాలను అమర్చాలని, దెబ్బతిన్న వీధి దీపాల కేబుల్ లను పునరుద్ధరించాలని అన్నారు. రోడ్డు మరమ్మతుల్లో భాగంగా గుర్తించిన 4441 పాట్ హోల్స్ గాను 2009 పూర్తి చేయగా మిగిలినవి కూడా వెంటనే పూర్తి చేయాలన్నారు. జీవీఎంసీ రెవెన్యూ విభాగం ద్వారా వివిధ పన్ను లు, నీటి చార్జీలు ద్వారా ఆదాయాన్ని పెంపొందించుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పీపీపీ ప్రాజెక్టుల ద్వారా రోడ్డు అభివృద్ధి పనులు, ప్రతిపాదించిన కొత్త రోడ్లకు ఆధునిక పద్ధతులను కల్పించేలా ఆపరేషన్ అండ్ మేనేజ్మెంట్ ప్రతిపాదనలు, విద్యుత్ ఖర్చులను నియంత్రించేదుకు ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ ప్రతిపాదనలు, సెమీబల్క్ నీటి సరఫరా ద్వారా ఆర్థిక ఆదాయం పెంపొందింపు, అలాగే నీటి సరఫరా లో శక్తి సామర్థ్యం కలిగిన అధునాతనమైన మోటార్ పంపుసెట్లను వినియోగించి విద్యుత్ ఛార్జీలు నియంత్రించాలన్నారు. పట్టణ ప్రణాళిక విభాగం ద్వారా బిల్డింగ్ ప్లాన్లను లేఔట్లను పరిశీలించి వెంటనే మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని, విధి నిర్వహణలో టౌన్ ప్లానింగ్ అధికారులు, వార్డు కార్యదర్శిలు అలసత్వం లేకుండా నిర్ణీత సమయంలో షార్ట్ ఫాల్స్ ను పరిశీలించి అనుమతులను మంజూరు చేయాలని, పెండింగ్ లోనున్న బిల్డింగ్ అప్లికేషన్లను, విడుదల చేయవలసిన టిడిఆర్ లపై వెంటనే చర్యలు చేపట్టాలని, అనధికారాలు కట్టడాలు, ఆక్రమణలు లేకుండా ఎన్ఫోర్స్మెంట్ స్క్వాడ్లను సిద్ధం చేసుకోవాలని, డ్రోన్ల ద్వారా గుర్తించే సాంకేతిక నిఘా ప్రక్రియను పైలెట్ ప్రాజెక్టుగా ప్రతిపాదనలు చేపట్టాలని, ఇప్పటికే పట్టణ ప్రణాళిక విభాగాల్లో ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, త్వరలోనే ఆధునికమైన సాఫ్ట్వేర్ అప్లికేషన్ ను అభివృద్ధి చేసి విడుదల చేస్తామని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ తెలిపారు. జీవీఎంసీ యంత్రాంగం అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి ప్రజలకు అందించవలసిన సేవలను సంక్షేమ పథకాలపై ప్రత్యేక దృష్టి సారించి విశాఖ నగరాన్ని మరింత అభివృద్ధి పరిచేలా ప్రణాళికలను జివిఎంసి కమిషనర్ కు మంత్రి ఆదేశించారు.

అనంతరం విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎం.శ్రీభరత్ మాట్లాడుతూ నగరంలో గల కాలువలు ,గెడ్డలను ఆధునికరించాలని, స్మార్ట్ ట్రాఫిక్ సిగ్నల్స్, స్మార్ట్ కెమెరాస్, స్మార్ట్ లైట్లను ను ఏర్పాటుచేసి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ మంత్రికి విజ్ఞప్తి చేశారు.

ఈ సమీక్షా సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అండ్ చీఫ్ మరియన్న, డిటిసిపి డైరెక్టర్ ఆర్.జె.విద్యుల్లత, జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ పి.శివ ప్రసాద్ రాజు, వి.ఎమ్.ఆర్.డిఎ జాయింట్ కమిషనర్ కె.రమేష్, అదనపు కమిషనర్లు ఎస్.ఎస్ వర్మ, ఆర్.సోమన్నారాయణ, డివి. రమణమూర్తి, టిడ్కో చీఫ్ ఇంజనీర్ వేణుగోపాల్, సిసిపి ఎ.ప్రభాకర్ రావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవరెడ్డి,జోనల్ కమిషనర్లు, యుసిడి-పిడి పి.ఎం.సత్యవేణి, డిసిఆర్ శ్రీనివాస్, డిడిహెచ్ ఎం.దామోదర్ రావు, పర్యవేక్షక, కార్యనిర్వాహక ఇంజనీర్లు సీపీలు, ఏసీపీలు, వి.ఎం.ఆర్.డి.ఏ. ఉన్నతాధికారులు, ఇంజనీర్లు, ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపిబీసీ సమైక్య సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా పెబ్బిలి రవి కుమార్ మరో సారి ఎన్నిక

**బీసీల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తాను**
**బీసీ స్టడీ సర్కిల్ అభివృద్ధి కోసం కృషి**
**ఏ పి బీసీ సమైక్య సంఘం అధ్యక్షుడు పెబ్బిలి రవి కుమార్**



విశాఖ పట్నం, నవంబర్ 2 మనం న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బీసీ సమైక్య సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా పెబ్బిలి రవి కుమార్ ప్రమాణ స్వీకార మహోత్సవం విశాఖ నగరంలో అంగ రంగ వైభవంగా జరిగింది. ఆయన అధ్యక్షుడుగా ఎన్నిక కావడం ఇది రెండో సారి కావడం విశేషం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో గల బీసీ ల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తాను అన్నారు. ముఖ్యంగా విశాఖ ఎం వి పీ కాలనీ లో గల బీసీ స్టడీ సర్కిల్ అద్దె కొంపలో నడుస్తుంది అన్నారు. హాస్టల్ వసతి లేక బీసీ విద్యార్థులు అవస్థలు పడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి, స్వంత భవనం కోసం ఎకరం స్థలం, పార్లమెంట్ నియోజక వర్గం అభివృద్ధి నిధులు నుంచి రూ. కోటి నిధులు కేటాయించాలి అని విశాఖ ఎం.పీ. శ్రీ భరత్ ను ఆయన కోరారు. మొదటి రెండేళ్ల పదవి కాలంలో తనకు సహకరించిన బీసీ నాయకులకు ధన్య వాదాలు తెలిపారు. వచ్చే మూడేళ్ళలో బీసీ లకు మరిన్ని సేవలు చేస్తాను అని పేర్కొన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ఎంపీలు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తదితర నాయకులతో వున్న సత్సంభందాలతో బీసీ ప్రజలకు అన్ని ప్రభుత్వ పథకాలు, సబ్సిడీ రుణాలు అందేలా కృషి చేస్తాను అన్నారు. తన ఊపిరి ఉన్నంత కాలం బీసీ ప్రజలు సేవలో తరిస్తాను అని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. ఈ సందర్భంగా రవి కుమార్ ను గజ మాల, జ్ఞాపి కలతో ఘనంగా సత్కరించారు.



బిసి నేత, మాజీ ఎమ్మెల్సీ దువ్వరపు రామారావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, విశాఖ ఎం.పీ. శ్రీ భరత్, చీపురు పల్లి ఇంఛార్జి కళా నాగార్జున, విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు గండి బాబ్జీ, దక్షిణ నియోజక వర్గం ఇంఛార్జి దాడి రత్నాకర్, కార్పొరేటర్లు, అధిక సంఖ్యలో టీడీపీ బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎన్నికల హామీలు నెరవేర్చాలి

**సిపిఐ**

కె.కోటపాడు – నవంబర్ 2 మనం న్యూస్: తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రాష్ట్రంలో ఉన్న పేద వర్గాలపై మోయలేని భారాలను వేస్తున్నదని సిపిఐ మండల కార్యదర్శి గొర్లె దేవుడు బాబు విమర్శించారు. శనివారం ఈ మండలం మర్రివలస గ్రామంలో ఏర్పాటు చేసిన సిపిఐ పార్టీ సమావేశంలో మాట్లాడారు. సమాజానికి చెడు కలిగించే మద్యం ధరలు తగ్గించామని గొప్పలు చెప్పుకుంటున్నారని నిజానికి వైఎస్ఆర్ ప్రభుత్వంలో పరిమితంగా అమ్మేమద్యాన్ని ఈనాడు విచ్చలవిడి చేశారని అన్నారు. అధికార పార్టీ నాయకులే గ్రామాల్లో బహిరంగ వేలం నిర్వహించి మద్యాన్ని అమ్ముతున్నారని విమర్శించారు. పేదలపై భారాలు మోపుతూ ఆర్థికంగా చితికి పోయేలా చేయడం మంచిది కాదన్నారు. ఉచిత ఇసుక విధానం ప్రవేశపెట్టామని అంటున్నారని , ఎక్కడా ఇసుక లభ్యం కావడం లేదని అన్నారు. గ్రామాల్లో గృహనిర్మాణదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అందుబాటులో ఉన్న ఇసుక రీచ్ లన్నీ మూసివేసారని అన్నారు. ప్రజలకు విద్యుత్ ఛార్జీలు పెంచబోమన్న హామీ ఏమైందని ప్రభుత్వాన్ని నిలదీశారు. విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రూ. 6072 కోట్ల అదనపు వసూళ్లకు అనుమతి ఇవ్వడం అన్యాయమన్నారు. పేదలపై భారాలు తగ్గించి తక్షణమే సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు సంఘం కార్యదర్శి రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ రైతుల పంట రుణాలను రద్దు చేయాలని విద్యుత్ రంగం ప్రైవేటీకరణ స్మార్ట్ మీటర్లను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. సమగ్ర పంటల భీమా పథకాన్ని ప్రభుత్వ సంస్థల ద్వారా అమలు చేయాలని బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి సీమునిరి సూర్యనారాయణ , జిల్లా దళిత హక్కుల పోరాట సమితి కార్యదర్శి ఇల్లాకు రాము , సీమునిరి రామునాయుడు తదితరులు మాట్లాడారు.



## పనులపై అశ్రద్ధ వాహించిన వారిపై చర్యలు తప్పవు

**ఉపాధి హామీ సిబ్బంది ప్రత్యేక అవగాహనా కార్యక్రమంలో ఎంపీడీఓ ఏ వి వి కుమార్**

అనంతగిరి నవంబర్2మనంన్యూస్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఏవివి కుమార్ ఆధ్వర్యంలో వెలుగు సమావేశ⌚ మందిరంలో శనివారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామిణ ఉపాధి హామీ సిబ్బందికి ప్రత్యేక అవగాహాన కార్యక్రమం నిర్వహించి అవగాహనలో బాగంగా మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీ లో కూలీలకు కనీసం 300 రూపాయలు వేతనం అందేవిధంగా ప్రతి కుటుంబానికి 100 పనిదినాలు పూర్తి చేసేలా చూడాలి కటల్ షెడ్స్,ఆర్ డబ్ల్యూఎస్ సోక్ పీట్ పనులు మూడు రోజులో ప్రారంభించి ఈనెలాకరుకెల్లా పూర్తిచేసేలాచూడాలని అలాగే చెరువులు,పక్కఇల్లు ఉద్యానవన వార్డ్ చెల్లింపులు పూర్తి చేయాలని ఆదేశించారు పనులపై నిర్లక్ష్యం వాహించిన సిబ్బందిపై తగుచర్యలుంటాయాని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏ పి డి పవన్ ఏ పి ఓ నాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

## పిసా ఎన్నికలు తక్షణమే నిర్వహించాలి

**ఆదివాసి గిరిజన సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు పాలికి లక్కు డిమాండ్**



పెదబయలు సెప్టెంబర్ 02మనం న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లాలో పీసా ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని ఆదివాసీ గిరిజన సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు పాలికి లక్కు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ పిసా గ్రామసభలు గ్రామస్థాయిలో ఎన్నికలు చాలా ముఖ్యమైనవిగా భావించాలి గిరిజన ప్రాంతంలో పిసా గ్రామ సభలు లేక ఉచిత ఇసుక పక్కదారి పడుతుంది , గ్రామాలలో రహదారుల కోట్ల రూపాయలు తో ఏ తీర్మానం లేకుండా జరిగిపోతున్నాయి , చాలామంది రైతులు నష్టపోతున్న పట్టించుకునే నాధుడే లేడు , రహస్యంగా మైనింగ్ , హైడ్రో పవర్ ప్రాజెక్టులు పక్కదారి పో తుంది పోడు భూములకు పట్టాలు ఇవ్వమని అధికారులకు అడుగుతున్న స్పందించరు గాని మైనింగ్ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ లాంటివి రహస్యంగానే ఒప్పందాలు జరుగుతున్నాయి,దానివల్ల గిరిజన ప్రాంతం మనుగుడకే దెబ్బ, తమ సొంత వనరులు ఉన్న ఇతరులు దోచుకునే పరిస్థితి ఉంటుంది . ఎన్నికలు నిర్వహించి తొమ్మిది సంవత్సరాలు కావస్తున్న ఈ ఎన్నికలు జరపక పోవడం అన్యాయం .2024సెప్టెంబర్ 24 వ తేదీ నుంచి అక్టోబర్ 8వ వరకు ఎన్నికలు నిర్వహించాలని నోటిఫికేషన్ వచ్చినప్పటికీ దానిని అధికారులు వాయిదా వేయడం సరికాదు దీని వెనుక ప్రభుత్వ రహస్యాలు ఏమిటో తక్షణమే తెలియజేయాలని ఆయన కోరారు, ఎప్పుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలతోనే కాలయాపన చేస్తున్న అధికారులు నిర్లక్ష్యం గానే గిరిజనులు అన్యాయంకి ఎదురవుతున్నారని ఆయన అన్నారు, ప్రభుత్వం ఈసా గ్రామ సభలకు ఎందుకు అనుమతులు ఇవ్వలేదని దీనిపై అధికారులు గాని, ఎమ్మెల్యేలు ఎంపీలు ఏం చేస్తున్నట్టు, ఎన్నికల సమయంలో హామీలే తప్ప ఒక్క ఆమె కూడా నెరవేర్చడం లేదని ఆయన డిమాండ్ చేస్తారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే పీసా గ్రామసభలు నిర్వహించాలని లేని పక్షమున ప్రజలు తిరగబడే రోజు వస్తుందని ఆయన డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు ఆదివాసీ గిరిజన సంఘం సోమలి చిట్టిబాబు పెదబయలు నుండి శ్రీను జిమాడుగుల మండలం నుండి రవి వ రమేష్ ,ఈశ్వరరావు చింతపల్లి నుండి వెంకట్రావు నాయకులు పాల్గొన్నారు.

## స్పేసస్- ఫ్యాబ్రిక్ ఆఫ్ హ్యాపీ హోమ్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

విశాఖపట్నం నవంబర్ 2 మనం న్యూస్: విశాఖపట్నం జైల్ రోడ్ వద్ద గల స్పేసస్ (ఫ్యాబ్రిక్ ఆఫ్ హ్యాపీ హోమ్స్) ను దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మరిన్ని బ్రాంచ్లు ఏర్పాటు చేసి దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.





## వాహనదారులకు ఇబ్బంది లేకుండా రోడ్లపై గుంతలను పూడ్చండి

**రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ**

**ఇన్ చార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి**

విశాఖపట్నం నవంబరు 02 మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతి రోడ్డులో వాహనాల రాకపోకలకు, వాహనదారులకు రోడ్లపై గుంతలు వలన ఇబ్బందులు కలుగకుండా ఉండాలన్న సంకల్పంతో ప్రతి రోడ్డులోని గుంతలను పుడ్చడం జరుగుతుందని రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. శనివారం ఆయన విశాఖ నగరంలోని సిరిపురం దత్ ఐల్యాండ్ జంక్షన్ వద్ద విశాఖపట్నం ఇన్ చార్చి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, పార్లమెంటు సభ్యులు ఎం.శ్రీభరత్, తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ తో కలిసి జంక్షన్ లోని గుంతలను పూడ్చారు.

ఈ సందర్భంగా మున్సిపల్ శాఖ మంత్రి మాట్లాడుతూ వంద రోజుల ప్రణాళికలో భాగంగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ఉన్న రోడ్లన్నీ మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని, అలాగే విశాఖ నగరంలో 4441 పాట్ హోల్స్ లను గుర్తించగా ఇప్పటివరకు 2009 గుంతలను 6 కోట్ల 83 లక్షల వ్యయంతో మరమ్మతులు చేపట్టడం జరిగిందని మిగిలిన గుంతలను పూడ్చే పనులు పురోగతిలలో ఉన్నవని, వాహనాల రాకపోకలకు, వాహన దారులకు ఇబ్బంది లేకుండా నగరం లో గల అన్ని రోడ్లపై వున్న గుంతలను గుర్తించి వాటిని వెంటనే పూడ్చే పనులను నిర్వహించాలని జివిఎంసి కమీషనర్ కు ఆదేశించడమైనదన్నారు. విశాఖ నగరం ఎంతో సుందర నగరమని దీనిని మరింత ఆకర్షణీయ నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని మంత్రి తెలియజేశారు.

# చింతూరులో గోవధ చట్టాల అమలు నిర్లక్ష్యంపై - ప్రజలు ఆగ్రహం





చింతూరు, మనం న్యూస్ నవంబర్ 2: చింతూరు మండలంలో, ముఖ్యంగా కొత్తపల్లి ప్రాంతం, గోవుల అక్రమ రవాణా కేంద్రంగా మారిపోతోంది. ప్రతిరోజూ వందలాది ఆవులు అక్రమంగా గో వధకు తరలించి కొందరు వ్యాపారులు కోట్లు గడిస్తున్నారు. ఈ గో అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన స్థానిక అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.ఆవు భారతీయ సంస్కృతిలో విశిష్ట స్థానం కలిగి ఉంది. ఇది కేవలం పశువుకాదుబీ దైవంతో సమానంగా పూజిస్తారు. ఆవు పాలు, నెయ్యి, మూత్రం, గోమయం ఔషధగుణాలు కలిగినవిగా భావించబడతాయి. ఆయుర్వేదంలో మరియు యోగశాస్త్రంలో ఆవుపాలు, నెయ్యి శరీరానికి శక్తిని, ఆరోగ్యాన్ని పెంచుతాయని చెప్తారు. అంతటి విశిష్ట కలిగిన ఆవు వ్యవసాయంలో కూడా కీలక పాత్ర వహిస్తుంది. గోమయం సహజ ఎరువుగా ఉపయోగించబడుతూ భూమి రసాయన శక్తిని పెంచుతుంది. అంతేకాక, ఆవు మన జీవితంలో పరమ దైవరూపంగా భావించబడుతూ "గోమాత"గా పూజించబడుతోంది. దైవం మనుష్య జాతి ఆరోగ్యానికి బంగారు గుడ్డు పెట్టే బాత లాంటి ఆవుని ఇస్తే విచక్షణ మరిచి కళేబరాలకు తరలించటం, కిలోమీటర్ల కొద్దు నడిపించి ఒకే కంటైనర్లు లో వందల ఆవులను కుక్కి తరలించడం ఎంతో బాధాకరం. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి సమర్ధవంతంగా గోవులను కళేబరాలకు తరలించే ముఠాలను కఠినంగా శిక్షించాలని గో సంరక్షణ చట్టాలను అమలు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు

### గో రక్షణకు చట్టాలు కేవలం కాగితాలకే పరిమితమా?

భారతీయ చట్టాల్లో గోవులను రక్షించడంపై కఠినమైన నియమాలు ఉన్నప్పటికీ, చింతూరు ప్రాంతంలో వాటి అమలు కేవలం కాగితాలపైనే ఉండిపోతోందని స్థానికులు వాపోతున్నారు. కేవలం కాసుల కోసం గోవుల అక్రమ రవాణాకు సహకరిస్తూ కొందరు అధికారులు చూసి చూడనట్లు ఉండటం వల్ల మన సంస్కృతిని మన జీవన విధానాన్ని అపహాస్యం చేస్తున్నారని మేధావులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్ తరాలకు మనం ఆరోగ్యకరమైన సమాజాన్ని కాకుండా జబ్బుల భారం మాత్రమే మోపే జీవితాన్ని అందిస్తామనే ఆందోళన వ్యక్తం అవుతది. ఇప్పటికే సగటు మానవ జీవితం మన భారతదేశంలో సుమారుగా 70 సంవత్సరములు ఉండగా మన నుండి ఆవుని విడదీసినట్లయితే అది కాస్త కుంచి కుషించుకుపోతుందనే వాస్తవాన్ని మనం గుర్తించలేకపోతున్నాం. ఇకనైనా గోరక్షణ చట్టాలను సమర్ధవంతంగా నిర్వహించాలని సమాజ హితసేవకులు కోరుకుంటున్నారు

### గోవు రక్షణకు తీసుకోవాల్సిన అత్యవసర చర్యలు

చతీస్‌గఢ్, ఆంధ్ర, ఒడిశా సరిహద్దులో కఠిన నిఘా ఏర్పాటుచేసి ముఖ్యంగా సీలేరు నది ప్రవాహ తీరా ప్రాంతాలలో పేరుగాంచిన కొత్తపల్లి ప్రాంతం గో రవాణా కు ప్రధాన మార్గంగా మారింది. నిత్యం సీలేరు నది ప్రవాహంపై పడవల ద్వారా ఈ అక్రమ రవాణా ను అడ్డుకోవలసిన ఈ మార్గాన్ని మూసివేసేందుకు చతీస్‌గఢ్, ఆంధ్ర, ఒడిశా సరిహద్దు ప్రాంతంలో కఠిన నిఘా ఏర్పాటు చేయాలి. మానవ వనరులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఈ ప్రాంతంలో 24/7 నిఘా పెంచాలి. ముఖ్యంగా ఈ అక్రమ రవాణాకు సహకరించే బోటు యజమానులు, డ్రైవర్లను గుర్తించి వారిపై కేసులు నమోదు చేయాలి. చింతూరు ప్రాంతంలో ఈ వ్యాపారాన్ని నడిపించే వ్యక్తులపై అలాగే వారికి సహకరించే ఒడిశా రాష్ట్రానికి చెందిన వ్యాపారస్తులు పై కూడా కఠినాతి కఠినమైన శిక్షలు అమలు చేసేలా ప్రయత్నాలు జరగాలి వారిపై నాన్ బేల్ బుల్ కేసులు పెట్టి జైలుకు పంపే చర్యలు చేపట్టాలని అప్పుడు మాత్రమే ఈ అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడుతుందని, జంతు ప్రేమికులు, గో సంరక్షకులు, హిందూ సమాజం కోరుకుంటున్నాయి.

ఈ వ్యాపారం ప్రధానంగా ఒడిశా రాష్ట్రం నుండే గోవుల సేకరణ జరుగుతుంది కేవలం కొత్తపల్లి కేంద్రంగా క్రయ విక్రయాలు మాత్రమే జరుగుతాయి ఈ గోవులను సేకరించేందుకు ఒడిశా రాష్ట్రంలోని కొంతమంది గ్యాంగ్ స్టార్స్ ప్రధాన హస్తం ఉన్నట్లు భావిస్తున్నారు ఎవరైనా పత్రిక విలేకరులు వీటిపై నిజనిర్ధారణ చేసేందుకు ప్రయత్నిస్తే వారిపై హత్యాయత్నం చేసే అందుకు కూడా వెనకాడని మాఫియాపై అధికార యంత్రాంగం కన్నెర్ర చేయాలి. సరిహద్దు రాష్ట్రాలతో సమన్వయం చేసుకొని, గోవులను రక్షించేందుకు అధికారులంతా ఆ దిశగా ప్రయత్నం చేయాలి అని జంతు ప్రేమికులు కోరుకుంటున్నారు

### అసమర్ధత ప్రదర్శిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి -గో ప్రేమికులు

గోవుల అక్రమ రవాణా గురించి పట్టించుకోకుండా అధికారుల నిర్లక్ష్యానికి ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చట్టాలను గౌరవించని, గో సంరక్షణ బాధ్యతను విస్మరించిన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని హిందూ భక్త సమాజం డిమాండ్ చేస్తోంది.

### గోవు సంరక్షణె - భవిష్యత్తుకు మూలం

గోవు వైద్య శక్తితో నిండిన అమూల్యమైనది. పురాణాలలో గోవు గురించి విశిష్టంగా ప్రస్తావించబడింది. ఈ గో రవాణాను కట్టడి చేయకపోతే రాబోయే తరాలకు అనారోగ్యం, జబ్బులు మాత్రమే అందుతాయని మేధావులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి, చింతూరు ప్రాంతంలో గోవుల రక్షణకు చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యం చూపే అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# తిరుమల నగర్ నివాసిత సంఘ సభ్యులకు రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ప్రశంసలు

విశాఖపట్నం, నవంబర్ 2 మనం న్యూస్: దేశంలో జల శక్తి మంత్రిత్వ శాఖ నుండి జీవీఎంసీ 87వ వార్డు శ్రీ తిరుమల నగర్ సంక్షేమ సంఘం కాలనీ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఐదవ జాతీయ వాటర్ అవార్డు ను దక్కించుకున్నందుకు గానూ రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ శనివారం విశాఖపట్నం ఇన్చార్జి మంత్రి ద్వారా డోల బాల వీరాంజనేయ స్వామి, విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎం.శ్రీ భరత్ లతో కలిసి వి.ఎం.ఆర్.డి.ఎ కార్యాలయం నందు తిరుమల నగర్ నివాసిత సంక్షేమ సంఘం సభ్యులను అభినందించారు.



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇప్పటికే శ్రీ తిరుమల నగర్ సంక్షేమ సంఘం కాలనీ నివాసితులు పరిసరాల పరిశుభ్రత, నీరు ఆదా, ఇంటి వద్దనే వ్యర్ధాలను విభజించడం, సేంద్రియ ఎరువును తయారుచేసి మొక్కలకి ఉపయోగించి ఆర్ధిక ఆదాయం చేకూర్చుకోవడం పై ప్రత్యేక అవగాహనను కలిగి ఉన్నందున ఇప్పటికే చాలా అవార్డులను శ్రీ తిరుమల నగర్ సంక్షేమ సంఘం పొందినందుకు ప్రత్యేక అభినందనలను మంత్రి తెలిపారు. ఇతర నివాసిత సంక్షేమ సంఘాలకు ఆదర్శంగా నిలిచి మరిన్ని అవగాహన కార్యక్రమాలను కాలనీ వాసులలో కల్పించాలని వారికి మంత్రి సూచించారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్, వి.ఎం.ఆర్.డి.ఎ కమిషనర్ కే.ఎస్.విశ్వనాథన్, 87వ వార్డు కార్పోరేటర్ బొండా జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ముంచంగిపుట్టు ఎస్సై రవీంద్రకు ఘన సన్మానం



ముంచంగిపుట్టు నవంబరు 02(మనం న్యూస్): బదిలీపై వెళ్తున్న అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు ఎస్సై కే రవీంద్రకు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ప్రజా ప్రతినిధులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది, మీడియా మిత్రులు దుస్సాలువ కప్పి ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రెండు సంవత్సరాల కాలం పాటు ముంచంగిపుట్ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వహించి బదిలీపై సీలేరు వెళుతున్న ఎస్సై రవీంద్ర గంజాయి నిర్మూలనకు ఎంతగానో కృషి చేశారని అన్నారు. ప్రజలతో మమేకమై ఎంతో మంచి సేవలందించారని పలువురు కొనియాడారు. ఏ ప్రాంతానికి విధులు నిర్వహించిన ప్రజలకు మంచి సేవలు అందించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎస్సై రవీంద్ర మాట్లాడుతూ.. ఈ రెండు సంవత్సరాల కాలం పాటు ముంచంగిపుట్టు మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, మీడియా సోదరులు తనకు ఎంతో సహాయ సహకారాలు అందించారని అన్నారు. మారుమూల గిరిజన గ్రామాల్లో గంజాయి పంట ధ్వంసం, రవాణా తదితర విషయాల్లో గిరిజనులకు కొంత నష్టం వాటిల్లినప్పటికీ, ఉన్నత అధికారుల ఆదేశాల ప్రకారం చేయడం జరిగిందని ప్రజలు కూడా గమనించాలని ఆయన అన్నారు. ముంచంగిపుట్టు మండల పరిధిలో డ్రోన్ సహాయంతో తనిఖీలు చేసిన గంజాయి సాగు లేదని ఎస్ఐ రవీంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వైసిపి, కూటమి నేతలు, బిఎస్పీ నాయకులు, మండల ఏపిటిఆర్ఎ ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# జడ్పీ నిధులతో బోరు బావి నిర్మాణ పనులు ప్రారంభం

ముంచంగిపుట్టు నవంబరు 02(మనం న్యూస్): మండలంలో గల పనసపుట్టు పంచాయతీ కడుతుల గ్రామంలో జిల్లా పరిషత్ నిధులు లక్ష 50 వేల రూపాయలతో బోరుబావి నిర్మాణానికి పంచాయతీ సర్పంచ్ జనం నొయిన, ఎంపిటిసి బజ్జంగి కమల కొబ్బరికాయలు కొట్టి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో త్రాగునీటి ఎద్దడి తమ దృష్టికి వచ్చిందని, ఈ విషయాన్ని జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర దృష్టికి తీసుకువెళ్లగా లక్ష 40 వేల రూపాయలు బోరుబావి నిర్మాణానికి జిల్లా పరిషత్ నిధులు విడుదల చేశారని అన్నారు. ఇవే కాకుండా గ్రామానికి మంచినీటి కల్పనకు జడ్పీ చైర్ పర్సన్ ఐదు లక్షల రూపాయలు జిల్లా పరిషత్ నిధులు కేటాయించినట్లు వారు పేర్కొన్నారు. గ్రామంలో 100 మీటర్ల డ్రైనేజీ పనులు త్వరలోనే ప్రారంభిస్తామని, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వారికి మెజర్మెంట్ కొరకు ఆదేశించినట్లు వారు తెలిపారు. గ్రామంలో బోరుబావి మంజూరు చేసిన జెడ్పీ చైర్పర్సన్ సుభద్ర కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు అరబీరు జగబందు, జనం ముల్యా, సీసా నీలంబరం, కిరసాని సీతారం,కిరసాని దశరథ్, కిరసానీ రాజేష్, జనం తిరుపతి, బజంగి భగత్రామ్, రామనాయుడు, చండల్,రాంబాబు, జీనబందు, సింహాచలం, రఘురాం, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

## అరుకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం.

అనంతగిరి,నవంబర్ 2 (మనంన్యూస్): అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం మండల పర్యటన లో బాగంగా శివలింగపురం ప్రభుత్వ ఆశ్రమపాఠశాలలో సందర్శించి పాఠశాల పలు రిజిస్టర్లుతనిఖీ చేసి వసతి గృహాన్ని పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయ బృందంతో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని అన్నారు. అలాగే విద్యార్థులచే పాఠ్య పుస్తకాలు చదివించి వారి నైపుణ్యతను తెలుసుకొనే ప్రయత్నం చేశారు. అనంతరం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో గల ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుల (పరాల్ బేస్ లైన్ టెస్ట్ ట్రైనింగ్) ప్రోగ్రాంలో హాజరై కార్యక్రమానుద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని అన్నారు. విద్యార్థులకుతయారు చేసిన ఆహార నాణ్యతను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు4-3 సెగ్మెంట్ ఎంపీటీసీ సమర్ది శత్రుగుణ, డానియల్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



# స్వచ్ఛభారత్‌కు అందరూ సహకరించాలి




కే కోటపాడు నవంబర్ 2 మనం న్యూస్: స్వచ్ఛభారత్ కార్యక్రమానికి ప్రజలంతా సహకరించాలని ఎంపీడీవో సాంబశివరావు కోరారు. మండలంలోని గుల్లేపల్లి చౌడువాడ గ్రామాల్లోని స్వచ్ఛభారత్ కార్యక్రమాల్లో శనివారం సంబంధిత అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. చౌడువాడ గ్రామంలోని చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. తడి పొడి చెత్త లను వేరు చేయాలని సంపద కేంద్రానికి తరలించిన చెత్తను విభజించి వర్మి కంపోస్టు తదితర అవసరాలకు వినియోగించుకోవాలని కోరారు. వర్మీ కంపోస్ట్ ఎదుగుదలను పరిశీలించి సూచనలు అందించారు. గ్రామ సర్పంచులు దాడి ఎరుకనాయుడు బండారు దేముళ్ళు ఎంపీటీసీ సభ్యుడు ఏటుకూరి అప్పలరాజు చౌడువాడ గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ వేచలపు సత్యనారాయణ పాల్గొన్నారు.

# దేవాలయ భూముల ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

## ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



మధురవాడ అక్టోబర్ 02 మనం న్యూస్ : కొమ్మాది గ్రామ శ్రీరాములు వారి దేవాలయ భూముల క్రయ విక్రయాలకు ప్రయత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రెవిన్యూ అధికారులను ఆదేశించారు. కొమ్మాది గ్రామ సర్వే నెంబర్ 84 లోని 31సెంట్లు భూమికి స్థానిక సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ లో కాకుండా పెదగంట్యాడ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ లో తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించారని కొమ్మాది గ్రామ ప్రాంతానికి చెందిన పలువురు శనివారం ఎమ్మెల్యే ని కలిసి ఫిర్యాదు చేశారు. మొత్తం 1,500 గజాల రామాలయం స్థలాన్ని రెండు 750 గజాల సైట్లుగా విభజించి తప్పుడు రిజిస్ట్రేషన్ కు పాల్పడ్డారని వారు చెప్పారు. ఈ వ్యవహారంలో ఎంతటి వారైనా ఎవరినీ ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు ఉంటాయని గంటా స్పష్టం చేశారు.

# విశాఖ టిడిపి కార్యాలయంలో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన సీఎం చంద్రబాబు

విశాఖపట్నం నవంబర్ 2 మనం న్యూస్: జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించిన సమావేశంలో రాష్ట్రమంత్రి వంగలపూడి అనిత జిల్లా ఇంచార్జ్ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి ఎక్సైజ్ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు కె ఎస్ ఎన్ రాజు గణబాబు రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతబాబు శాసన మండలి సభ్యులు వేపాడ చిరంజీవిరావు దువ్వారపు రామారావు రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు ఎం ప్రణవ్ గోపాల్ దాడి రత్నాకర్ మహమ్మద్ నజీర్ సీతంరాజు సుధాకర్ ప్రగడ నాగేశ్వరరావు పట్టాభి కోరాడ రాజబాబు దొన్నుదొర గొంప కృష్ణ తదితరులు ఉన్నారు.







# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

## అరుకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం


అనంతగిరి,నవంబర్ 2 (మనంన్యూస్): అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం మండల పర్యటన లో బాగంగా శివలింగపురం ప్రభుత్వ ఆశ్రమపాఠశాలలో సందర్శించి పాఠశాల పలు రిజిస్టర్లుతనిఖీ చేసి వసతి గృహాన్ని పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయ బృందంతో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని అన్నారు. అలాగే విద్యార్థులచే పాఠ్య పుస్తకాలు చదివించి వారి నైపుణ్యతను తెలుసుకొనే ప్రయత్నం చేశారు. అనంతరం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో గల ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుల (పరాల్ బేస్ లైన్ టెస్ట్ ట్రైనింగ్) ప్రోగ్రాంలో హాజరై కార్యక్రమానుద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని అన్నారు. విద్యార్థులకుతయారు చేసిన ఆహార నాణ్యతను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు4-3 సెగ్మెంట్ ఎంపీటీసీ సమర్ది శత్రుగుణ, డానియల్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# మెట్రో కంపెనీలో రియాక్టర్ పేలుడు

## ఆందోళనలో కార్మికుల కుటుంబాలు




విశాఖపట్నం నవంబర్ 2 మనం న్యూస్: అనకాపల్లి జిల్లా పరవాడ జవ హార్ లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో మెట్రో కంపెనీలో రియాక్టర్ పేలుడు సంభవించింది. రియాక్టర్ ఒక్కసారిగా పేలడంతో కార్మికులు పరుగులు తీశారు. సకాలంలో ఫైర్ సిబ్బంది స్పందించి ఘటన స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపులోకి తీసుకొని వచ్చారు ప్రాణం నష్టం లేదంటున్న అధికారులు చుట్టండగా మరోవైపు కార్మికుల కుటుంబాలు ఆందోళన చెందుతున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న పరవాడ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు కార్మిక నేతలు ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకొని ఆందోళన చేపట్టారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.



# గుంతలు లేని రోడ్లే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## నక్కపల్లి మండల టిడిపి అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ ఉద్దండపురంలో గుంతలు పూడ్చే కార్యక్రమంలో పాల్గొన్న వెంకటేష్



నక్కపల్లి నవంబర్ 2 మనం న్యూస్: పాయకరావుపేట నియోజకవర్గంలో గుంతలు లేని రోడ్లే లక్ష్యంగా హెూం మంత్రి అనిత రోడ్ల అభివృద్ధి పనులు చేపడుతున్నారని అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండల టిడిపి అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ మీడియాతో అన్నారు.ఈ సందర్భంగా ఆయన కూటమి నాయకులతో కలిసి మరమ్మత్తు పనులు నిమిత్తం ఉద్దండపురం నుండి తిరుపతి పాలెం రోడ్డు వరకు 14.5 లక్షల రూపాయల నిధులతో మంజూరైన అభివృద్ధి పనులకు ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ గుంతల రహిత రోడ్ల నిర్మాణమే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు.వచ్చే సంక్రాంతి లోపు రాష్ట్రంలో ఎక్కడ కూడా గుంతలు లేని రోడ్లు నిర్మించడానికి కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు.గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రంలో రోడ్లు నరకానికి రహదారులుగా మారాయని,ఈ పరిస్థితికి గత పాలకుడు జగన్మోహన్ రెడ్డి కారణమని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో వైసీపీ పూర్తి స్థాయిలో కనుమరుగైపోతుందని కూటమి ప్రభుత్వం మాత్రమే అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉద్దండపురం కూటమి నాయకులు పొడగట్ల వెంకటరమణ,తుమ్మల వెంకటరమణ,తుమ్మల శ్యామ్ కిషోర్,అవులకంటి హరికృష్ణ,జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు గింజాల లక్ష్మణరావు,జనసేన మండల అధ్యక్షుడు వెలగా సుధాకర్,మండల కూటమి నాయకులు దేవర సత్యనారాయణ, కొప్పిశెట్టి బుజ్జి,నానేపల్లి రాఘవ, దార్ల కృష్ణ,గంట్యాడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాయతీ నిబద్ధతతోనే సంస్థలు అభివృద్ధి చెందుతాయి

## తహసీల్దార్ చిన్నం శ్రీనివాసరావు



గంగవరం :మనం న్యూస్ :గంగవరంలో ఎల్ఐసీ విజిలెన్స్ గ్రామ శనివారం నిర్వహించారు నీతి, నిజాయతీ, నిబ్దత గల బీమా సంస్థ ఎల్ఎఐసీ అని గంగవరం తహసీల్దార్ చిన్నం శ్రీనివాసరావు అన్నారు, విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా గోకవరం ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కె.విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఎల్ఐసి విజిలెన్స్ అవేర్నెస్ కార్యక్రమాన్ని గంగవరం గ్రామ సచివాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గంగవరం తాహసీల్దార్ చిన్నం శ్రీనివాసరావు, గంగవరం ఎస్సై డి భూషణం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ అవినీతిని నిర్మూలించడం, నిజాయతీని ప్రోత్సహించడం, బాధ్యతాయుతంగా పనిచేయడం వంటి విలువలను ప్రజల్లో పెంపొందించడానికి ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. - ఎస్సై భూషణం ప్రసంగిస్తూ ప్రభుత్వ సంస్థలు, విద్యాసంస్థలు, సామాన్య పౌరులందరూ అవినీతికి వ్యతిరేకంగా పోరాడడంలో భాగస్వాములు కావాలన్నారు. అలాగే గ్రామాల్లో అసాంఘీక కార్యక్రమాలకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు. - సభాధ్యక్షులు గోకవరం ఎల్ఐసి సీనియర్ బ్రాంచి మేనేజర్ విద్యాసాగర్ మాట్లాడుతూ "విజిలెన్స్ అవేర్నెస్ వీక్ సందర్భంలో అవినీతి నిర్మూలనకు సంబంధించి ప్రచార కార్యక్రమాల సంస్థ ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసచివాలయ సిబ్బంది, విఆర్వోలు, ఉపాధి కూలీలు, ఎస్ఐసీ పాలసీదార్లు పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్ ఢీ కొట్టి వ్యక్తి మృతి

కే కోటపాడు నవంబర్ 2 మనం న్యూస్ : పొలం పనులకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా వెనకనుంచి మోటార్ బైక్ ఢీ కొట్టిన సంఘటనలో వ్యక్తి మృతి చెందాడు. ఎందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కే సంతపాలెం శివారు కేకే అగ్రహారం గ్రామానికి చెందిన అప్పికొండ అప్పారావు (54) శుక్రవారం మధ్యాహ్నం సైకిల్ పై తన ఇంటికి వస్తుండగా కొత్తవలస నుండి వస్తున్న మోటార్ బైకు ఢీ కొట్టింది. తీవ్రగాయపడిన అప్పారావును కే కోటపాడు లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ప్రాథమిక చికిత్స పొందిన అనంతరం మెరుగైన వైద్య సహాయం కోసం విశాఖపట్నంలోని కెజిహెచ్ కు తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయాడు. అతడి భార్య చిన్నమ్మలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కే కోటపాడు ఎస్ఐ ధనుంజయ్ తెలిపారు.



# ఉద్దండపురం గ్రామంలో స్వచ్ఛతే హి సేవా కార్యక్రమం

నక్కపల్లి నవంబర్ 2 మనం న్యూస్: ఉద్దండ పురం గ్రామంలో సచితాహి సేవా కార్యక్రమంలో భాగంగాచెత్త నుండి సంపద తయారీ కేంద్రం చుట్టూ పరిసర ప్రాంతాలను పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా కోటం నాయకులు మాట్లాడుతూ సచితా ఈ సేవా ద్వారా పరిసరాలను పరిశుభ్రం చేసుకోవడం చాలా మంచిదని అన్నారు. ఈ కార్యక్రమం లో భాగం గా కూటమి నాయకులు, గ్రామ సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వర రావు, టిడిపి గ్రామ అధ్యక్షులు తుమ్మల వెంకట రమణ, జనసేన మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్యామ్ కిషోర్, జనసేన సీనియర్ నాయకులు బొడ్డా రాజు, కీర్తి గోవిందరావు, కోంతం రమణ, పాలురి చక్రరావు, కాంతం చిరంజీవి ఆద్వర్యం లో జరిగింది, ఈ కార్యక్రమం లో భాగం గా సి సి దివేనమ్మ, వి వొ ఏ లు కె శేషు కుమారి, కె మహాలక్ష్మి, సచివాలయం సిబ్బంది, డ్వాక్రా సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# శోభాయమానంగా 'సంయుక్త' వార్షికోత్సవం

విశాఖపట్నం, నవంబరు 2 మనం న్యూస్: నటరాజు నృత్యనీరాజనాలందుకున్నాడు. నగరంలోని శ్రీహరిపురానికి చెందిన సంయుక్త మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడెమీ సప్తమ వార్షికోత్సవ వేడుక శనివారం కళాభారతి ఆడిటోరియంలో శోభాయమానంగా జరిగింది. గురు అరుణా పరమేష్ కాకర శుశ్రలో సుశిక్షితులైన 36మంది చిన్నారులు కృతులకనుగుణమైన హావభావాలతో నాట్య కచేరీని ఆద్యంతం రక్తి కట్టించారు. సనాతన సంప్రదాయాలను ఒడిసిపట్టి అపురూపంగా ప్రదర్శించిన చిన్నారుల నైపుణ్యాలు రసజ్ఞులైన ప్రేక్షక హృదయాలను దోచుకున్నాయి. నాట రాగం,ఆదితాళంలో ఊత్తుకాడ్ వెంకట సుబ్బయ్యర్ విరచిత ఆనందనర్తనం..గణేశ శ్లోకంతో ఉత్సవ ప్రదర్శనలకు శ్రీకారం చుట్టారు. ఇందులో 16మంది సీనియర్ విద్యార్థినుల కఠోర దీక్ష, పరిశ్రమ ప్రస్ఫుటంగా కనిపించింది. పద్మవిభూషణ్ గురు డాక్టర్ వెంపటి చిన సత్యం నృత్యపరికల్పన చేసిన బ్రహ్మాంజలి (ఆదితాళం, రాగమాలిక) 20మంది బాల నర్తకీమణుల చక్కటి సమన్వయంతో చూడ ముచ్చటగా సాగింది. భోశంభో... శివశంభో స్వయంభో..(రేవతి రాగం, ఆదితాళం) భక్తిపారవశ్యంలో తేలియాడించింది మోహనరాగంలో అన్నమాచార్య సంకీర్తనలకు బాలల నాట్య ముద్రలు, అభినయ కౌశలం ప్రేక్షకుల



హర్షధ్వనాలందుకున్నాయి. కాంభోజి రాగంలో ఒకపరికొకపరి..., శంకరాభరణ రాగంలో అలరులు కురియగ.., హిందోళ రాగంలో వచ్చెను అలమేలు మంగ.. , తిరు తిరు జవరాల... వంటి అన్నమయ్య సంకీర్తనలు ప్రదర్శనలో చోటు చేసుకున్నాయి. ఆదిశంకరాచార్య విరచిత ప్రసిద్ధ శ్లోకం అరిగిరి నందిని నందిత మేదిని... మహిషాసుర మర్ధిని అవతారంలో దుర్గాదేవి చేసిన అసుర సంహారాన్ని కళ్లముందు ఆవిష్కరించిన నృత్యపరికల్పన అరుణా పరమేష్ ప్రతిభకు గీటురాయిగా చెప్పుకోవాలి. అతిథులుగా రైటర్స్ అకాడెమీ ఛైర్మన్ వి.వి. రమణ మూర్తి, ద డ్యాన్స్ ఇండియా ఆంగ్ల మాసపత్రిక సంపాదకులు బత్తిన రంగ విక్రమ్ కుమార్, వాడా వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి కన్నం వి. రమణ రావు, నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడెమీ వ్యవస్థాపక కార్యదర్శి కేవీ లక్ష్మి హాజరై తొలుత జ్యోతి ప్రజ్వనలతో కార్యక్రమాన్ని ఆరంభించారు. ప్రదర్శన అనంతరం విద్యార్థినులకు యోగ్యతాపత్రాల బహూకరించారు. సంప్రదాయ నృత్యాలను ఒద్దికగా అభ్యసించడంతోపాటు, చదువుల్లోనూ రాణిస్తున్న ఆయా చిన్నారులకు జ్ఞాపికలు, యోగ్యతాపత్రాల బహూకరణ జరిగింది. కార్యక్రమం చివర్లో నిర్వహణలో సహకరించిన పలువుర్ని సత్కరించారు. బత్తిన తేజశ్రీ సమయోచిత వ్యాఖ్యానాలలో కార్యక్రమాన్ని ఆద్యంతం హుందాగా నిర్వహించారు. విద్యార్థినులు తమ తల్లులతో కలిసి గురు-శిష్య పరంపరకు అద్దంపట్టే రీతిలో నాట్య గురువు అరుణా పరమేష్‌కు పాద పుష్పాభిషేకం, దుశ్శాలువ సత్కారం, జ్ఞాపిక బహూకరణ చేసిన క్షణాన సభికుల హర్షధ్వనాలు మిన్నంటాయి. తరతరాలు వారసత్వ సంపదగా వచ్చే భారతీయ కళలను ఔపోశన పట్టడం ద్వారా బాలల్లో సాధన ఏకాగ్రత కృషి లక్ష్యసాధన పెపొందుతాయని అతిథులు గుర్తు చేశారు. ప్రాచీన భారతీయ సంప్రదయ కళారూపాలకు ప్రోత్సాహమిచ్చి పూర్వ వైభవం తెచ్చే దిశగా కృషి చేస్తున్న సంయుక్త మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడెమీ వ్యవస్థాపక ప్రిన్సిపల్ అరుణా పరమేష్ కాకరను రైటర్స్ అకాడెమీ ఛైర్మన్ వివి రమణమూర్తి శ్లాఘించారు. విశేష సంఖ్యలో హాజరైన ప్రేక్షకులతో ఆడిటోరియం కిక్కిరిసింది.



# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి స్వాగతం పలికిన సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం నవంబర్ 2 మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు విశాఖ పర్యటన లో భాగంగా రుషికొండ విచ్చేసిన సందర్భంగా దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే, జనసేన పార్టీ అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ హెలిప్యాడ్ వద్ద పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దక్షిణ నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఓల్డ్ సిటీ ని గ్రీన్ సిటీ గా మార్చుడానికి తమ సహకారం




కావాలని కోరారు. ఈ సందర్భంగా రుషికొండ భవనాలను సిఎం గారితో వెళ్లి పరిశీలించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం లో జరిగిన రివ్యూ మీటింగ్ లో పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర మంత్రులు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ గారు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, టిడిపి పెద్దలు, అధికారులు పాల్గొన్నారు.

# కంచర్ల యశ్వంత్ బాబు జయంతి వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

## ఉపకార్ సీజన్ -2
## క్రికెట్ మ్యాచ్ ఫైనల్ మ్యాచ్
## విజేతలకు బహుమతులు ప్రధానం

విశాఖపట్నం నవంబర్ 2 మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్, ఉపకార చార్టిబుల్ ట్రస్ట్ అధినేత, సినీ నిర్మాత కంచర్ల అచ్యుతరావు పెద్ద కుమారుడు యశ్వంత్ బాబు 27 వ జయంతి కార్యక్రమం ఈనెల 3 ఉదయం ఆరిలోవ



పినాకిల్ గ్రౌండ్స్ లో నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్బంగా ఆదివారం ఉదయం 9 గంటలకు ఉపకార్ సీజన్ 2 క్రికెట్ మ్యాచ్ ఫైనల్ మ్యాచ్ నిర్వహించడం తో పాటు 11 గంటలకు విజేతలకు నగదు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం తో పాటు వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి కంచర్ల అచ్యుతరావు ముఖ్యఅతిధిగా పాల్గొని అయన చేతుల మీదుగా విజేతలకు, టీం సభ్యులకు బహుమతులు అందజేస్తారు.



## లోదొడ్డి ఆశ్రమం పాఠశాల

# విద్యార్థులకు వైద్య పరీక్షలు

రాజవొమ్మంగి, మనం న్యూస్ : మండలం లోని లోదొడ్డి ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు శనివారం వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఎం ఎల్ హెచ్ పి భవాని తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్ శిబిరంలో భాగంగా మలేరియా, హిమోగ్లోబ్లిన్ పరీక్షలు నిర్వహించి ఉచితమందులు అందజేశారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని భవాని తెలిపారు. హెచ్ వి చిన్నయమ్మ, లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్లు శామ్యూల్, రాంబాబు, 104 డిఈఓ మాడా శ్రీనివాస్, కనకరాజు, ఆశ వర్కర్లు మల్లేశ్వరి, వెంకటలక్ష్మి, యేసమ్మలు సేవలు అందించారు.

# పీఎం జన్మన్ గృహ నిర్మాణం కొరకు స్థానిక సర్పంచ్ శోభ రాణి శంకుస్థాపన

పెదబయలు సెప్టెంబర్ 02మనం న్యూస్ : అల్లూరి జిల్లా పెదబయలు మండలం లో కిముడుపల్లి పంచాయతీ చేదుపుట్టు గ్రామంలో నూతన పిఎం జన్మన్ గృహాన్ని మండల డి ఈ రాజు బాబు గృహం యొక్క మెజర్మెంట్ ద్వారా గ గ్రామ ప్రజల సమక్షంలో సర్పంచ్ చేతులు మీదుగా శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్మ వెనకబడిన పివిటిజి కులస్తులకు పక్క ఇల్లు నిర్మాణం చేపట్టాలని పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరికి గృహం అనేది ఉండాలని లక్ష్యంతో 381 గృహాలను దరఖాస్తులు చెయ్యగా మొదటి విడతగా 210 గృహాలకు బిల్లులు ఖాతలకు జమ కావడం జరిగిందని ఆమె తెలిపారు,పూర్తిస్థాయి గృహాలు నిర్మాణం కొరకు హౌసింగ్ అధికారి కిముడుపల్లి పంచాయతీలో దత్తత తీసుకున్నట్టు తెలిపారు, ప్రతి పేదవాడు గృహం లేకుండా ఉండడమే కేంద్ర ప్రభుత్వ ఉద్దేశమని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ చిన్న బాబు వార్డు మెంబర్ సత్యవతి అప్పలకొండ రామారావు విశ్వనాథం గ్రామస్తులు పాల్గొన్నారు.

